నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 21 అక్టోబరు 2024 పేజీలు 8

## నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- విధి నిర్వహణలో విధిని సైతం ఎదిరించి ప్రాణత్యాగాలు
- అమరవీరులను స్మరించుకుందాం..జిల్లా ఎస్పీ

2లో



### ఒక పక్క వర్షాలు
## మరోపక్క వలసలు

- కూలీల కొరకు రైతుల గగ్గోలు
- పండిన పంటలు పొలాల్లోనే కుళ్ళిపోతున్నాయి..
- కోసిగిలో 300 కుటుంబాలు వలసబాట
- ఇక్కడ రైతులకు కూలీలు లేక కష్టాలు
- కుటుంబ పోషణ కొరకు కూలీలు వలసబాట

2లో


టెంపులో వలసబాట పడుతున్న కూలీలు

## శ్రీశైలం డ్యామ్ వద్ద కృష్ణమ్మ పరవళ్ళు


శ్రీశైలం డ్యామ్ ఆరు గేట్ల ద్వారా విడుదల అవుతున్న నీటి దృశ్యం

- జలాశయం ఆరు గేట్ల ద్వారా సాగర్ కు కొనసాగుతున్న నీటి విడుదల
- ఇన్ ఫ్లో 1,95,929 క్యూసెక్కులు..
- అవుట్ ఫ్లో 2,23,911 క్యూసెక్కులు..

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. దీంతో డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరింది. శనివారం నాలుగు గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్న అధికారులు

మిగతా 2లో



# ఒకపక్క వర్షాలు-మరోపక్క వలసలు



వలసబాటకు వెళుతున్న కూలీలు

**కోసిగి మేజర్ న్యూస్:** దాదపుగా వారంరోజులుగా వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తూ ఉన్నా.. మరోపక్క వలస కూలీలు వలసబాటను పడుతూనే ఉన్నారు. ఒకపక్క వర్షాలు-మరోపక్క పక్క వలసలతో కోసిగి గ్రామంతోపాటు మండలంలో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. ఉన్న గ్రామ పొలాల్లో పనిచేయడానికి కూలీలకు ఇష్టంలేక, గిట్టుబాటుధరలేక వేరే రాష్ట్రాలవైపు మొగ్గు చూపుతున్నారు. దీనితో ఆదివారం కోసిగి గ్రామంలోని 300కుటుంబాలకు పైగా వలసబాట పట్టడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. మంచి వర్షాలు కురుశాయని మంచి పంటలు వచ్చాయని సంతోషంలో ఉన్న రైతులకు కూలీలు దొరక్క పంటపొలాల్లోనే పంటలు కుళ్ళిపోవడం చూసి రైతుల బోరున విలపిస్తున్నారు. 300 నుండి 500 రూపాయల వరకు కూలీలకు కూలీలు రైతులు అందజేసినా.. వేరే రాష్ట్రాలవైపే వలసవెళ్ళి పోవడం జరుగుతుందని రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ఇక్కడ పనులు పెట్టుకొని వేరే రాష్ట్రాలకు ఎందుకు వెళుతున్నారని విలేకర్లు ప్రశ్నించగా.. ఇక్కడ కూలీ గిట్టుబాటు కావడంలేదని వలస వెళితే రోజుకు 2వేల నుండి 3వేల రూపాయల వరకు సంపాదించుకుంటామ న్నారు. అలాగే ఇక్కడ కొంతమంది పనులకు వెళ్ళకుండా మద్యం తాగుతూ ఇంటిదగ్గరే కాలక్షేపం చేస్తూ ఉండడం జరుగుతుందని వలస వెళితే వారు కూడా ఎంతో కొంత పనులుచేసి సంపాదించుకోవడం జరుగుతుందన్నారు. అయితే వందల్లో కుటుంబాలు వలసబాట పడుతున్నా.. అధికారులు ఉపాధి పనులు కల్పించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటివరకు ఏ గ్రామంలో ఉపాధి కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి పనులు కల్పిస్తే కొంతవరకు వలసలను ఆపవచ్చని ప్రజలు చర్చించుకుంటన్నారు.

# నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరుల త్యాగనిరతిని సంస్కరించుకొనుటకు ప్రతి సంవత్సరము అక్టోబర్ 21వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా పరిగణిస్తున్నాము .దేశ మరియు రాష్ట్ర భద్రత కోసం పగలనక, రేయనక విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది డ్యూటిని విజయ వంతముగా నిర్వహించడ ములో భాగంగా తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేశారు. చేస్తూనే ఉన్నారు.ఈ త్యాగాల ను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవ యొక్క అర్ధాన్ని, పరమర్ధాన్ని గుర్తిస్తూ వీరిని కొనియాడుట మన అందరి కర్తవ్యము .1959 అక్టోబరు 21 వ తేదీన భారత్ - చైనా సరిహద్దు లధఖ్ లోని హాట్ స్ప్రింగ్ వద్ద పహారాలో ఉన్నటువంటి 10 మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులపై చైనా చొరబాటు దారులు దాడి చేయగా ధైర్య సహసాలతో వారిపై ప్రతి దాడి చేస్తూ తమ చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి వీరమరణం పొందినారు. స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అది.అప్పటి నుండి ప్రతి సంవత్సరము విధినిర్వహణలో మరణించిన పోలీసువారి జ్ఞాపకార్థం అక్టోబర్ 21 వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా జరుపుకొనుచున్నాము. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ విధినిర్వహణలో విధిని సైతం ఎదురించి ప్రాణాలను పణ్ణంగా పెట్టిన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం నిర్వహించే పోలీసు అమరువీరుల సంస్మరణ సభ సోమవారం నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ మైదానంలో నిర్వహించనున్నారు. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించే సంస్మరణ సభకు కర్నూలు రేంజ్ డీఐజీ కోయప్రవీణ్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషలు పాల్గొననున్నారు. మొదట అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి పోలీసుల గౌరవ వం దనం స్వీకరించారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు.

# ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ధ్యేయం

- గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బుడ్డా
- పల్లె పండుగలతో గ్రామాలకు మహర్ధశ తీసుకొస్తాం
- శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభి వృద్ధి పనులు చేపట్టి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిదాద్దాలనే ధ్యేయంతో పల్లెపండుగలు-గ్రామపంచాయితీ వారోత్సవాలకు కూట మి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపు రం గ్రామంలో రూ. 45.50లక్షలు, శ్రీపతిరావుపేట గ్రామంలో రూ. 20లక్షలు, వడ్లరామాపురం గ్రామంలో రూ. 35లక్షలు, కురు కుంద గ్రామంలో రూ. 40లక్షలతో నిర్మించే నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణా నికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. భూమిపూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బుడ్డాకు గ్రామ గ్రామాన హారతులు, పుష్పగుచ్చాలు, పూలమాలలతో మహిళలు, నాయకులు ,గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ఆయువుగా ముందుకు సాగుతుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తు గత ప్రభుత్వాన్ని మైమరిపించేలా సుపరిపాలన అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పంచాయితీలకు ప్రత్యేక నిధులు కేటాయించి పల్లె పండుగ పేరుతో అభివృద్ధికి నాంది పలికిందన్నారు. వైసిపి నిర్లక్ష్య పాలనతో ప్రతి గ్రామ పరిస్థితి అస్తవ్యస్థంగా మారిందని, దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను అభివృద్ధి చేస్తేనే దేశాభివృద్ధి సాధ్యమనే ఉద్ధేశ్యంతో గ్రామాల అభివృద్ధిని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్క టిడిపితోనే సాధ్యమనే విషయం అందరికి తెలుసునని అన్నారు. ప్రజా సంక్షేమాభివృద్ధికి పెద్దపీత వేసిన ఏకైక ప్రభుత్వ కూటమినే అని అన్నారు. ప్రతి గ్రామానికి పుష్కలంగా నిధులు మంజూరు చేసి ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చి గ్రామాలకు మహార్ధశ తెస్తామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుపాలమ్మ, టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, వెంకటాపురం సర్పంచ్ గంగాదేవి,శ్రీపతిరావుపేట గ్రామ సర్పంచ్ శ్రీవాణి, టిడిపి నాయకులు రాజారెడ్డి, కురుకుంద బాబు, మల్లికార్జున రెడ్డి, దినకర్, ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలంలో పవిత్రోత్సవం..ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో పవిత్రోత్సవాలు వైభవంగా జరు గుతున్నాయి.అందులో భాగంగా నాలుగవ రోజుఅయిన ఆదివారం ఉదయాన్నే ఉత్సవమూర్తులు శ్రీ ప్రహ్లాద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు నవకలశ అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యే క వస్త్రాలతో, పూలమాలలతో, పవిత్రాలతో అలంకరించారు. ప్రధా నార్చకులువేణుగోపాలాచార్యులు,అర్చక బృందం ఉత్సవ మూర్తుల కు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి యాగశాలలో హెూమాలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రధా నార్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మాడవీ ధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.



# శ్రీశైలం డ్యామ్ వద్ద కృష్ణమ్మ పరవళ్ళు

(మొదటి పేజి తరువాయి)

ఆదివారం మరో రెండు గేట్లను ఎత్తి మొత్తం ఆరు గేట్ల ద్వారా 1,67,898 క్యూసెక్కులన్ని ంటిని నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు. కుడి,ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ అదనంగా 66,013 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల, సుంకేసుల, హంద్రీ నదుల ద్వారా 1,95,929 క్యూసెక్కుల నీరొచ్చి శ్రీశైల జలాశయానికి చేరింది.అదే సమయా నికి డ్యామ్ నీటిమట్టం 884.80 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 211.4250 టీఎంసీలుగా నమోదైంది.గడచిన 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 15.298 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 16.616 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.వరద ప్రవాహం తగ్గితే రెండు గేట్లను మూసివే స్తామని,ప్రవాహం పెరిగితే మరో రెండు గేట్లు ఎత్తివేస్తామని జలవనరుల శాఖ అధికారులు పేర్కొన్నారు.

## నేటి నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమల రావు ఆదేశాల మేరకు నేటి నుంచి 31వ తేదీ వరకు పోలీసు అమరవీ రుల సంస్మరణ వారోత్సవాలను నంద్యాల జిల్లా వ్యాప్తంగా 11 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో ప్రశాంత వాతావరణం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని అందుకోసం దేశ సరిహద్దు లు మొదలుకొని దేశ అంతర్గతంగా శాంతి భద్రతల పరిరక్షణ వరకు పోలీసుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమాజ అభ్యున్నతి కోసం పోరాడు తున్నారని అన్నారు. విధి నిర్వహణ లో అమరులైన వారందరి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ వారి పేర్లను గుర్తు చేసుకోవడం మన బాధ్యత అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దిన ం, అమరవీ రుల కుటుంబ సభ్యులను పరామర్శించడం, వ్యాసరచన పోటీలు మరియు బృంద చర్చల పోటీలు, ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్, మెడికల్ క్యాంపు మరియు రక్తదాన శిబిరాలు, సెమినార్లు, ఉపన్యాసాలు, జాతీ య ఐక్యత పరుగు పందెం, తదితర కార్యక్రమాలు, పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్ధులను గుర్తించి ప్రశంసా పత్రాలు మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

# యోగా సెంటర్‌ను రాజకీయం చేయవద్దు

- మంత్రి ఫరూక్ వచ్చిన తర్వాత చర్చిస్తారు - మైలేజ్ కోసం రాజకీయం తగదు
- నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్



మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** యోగా, పిరమిడ్ సెంటర్లకు నంద్యాల మున్సిపాలిటి తొలగింపు ఆదేశాలను రాజకీయం చేయవద్దని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కోరారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తా కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. రెండు సెంటర్లపై మైలేజ్ కోసం రాజకీయం తగదని హితవు పలికారు. గత రెండు రోజులుగా నంద్యాల జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారిన ఆయుష్ యోగా, పిరమిడ్ కేంద్రాల తొలగింపు నోటీసులపై చర్చ జరు గుతున్న క్రమంలో ఆయన ఆదివారం ఉదయం పాత్రికేయుల తో మాట్లాడారు. రాష్ట్ర మంత్రి ఫరూక్ ప్రభుత్వ కార్యక్రమాల తో బిజీగా ఉన్నారన్నారు. నంద్యాల పట్టణంలో జరుగు తున్న అంశం ఆయన దృష్టిలో ఉందన్నారు. మంత్రి ఫరూక్ నంద్యాలకు వచ్చిన తర్వాత చర్చిం చి పరిష్కరిస్తారన్నారు. ప్రతి ఒక్కరు సంయమనం పాటించాలని కోరారు. యోగా సెంటర్ నిర్వా హకులు ఆనంద్ గురూజీతో మాట్లాడనని గుర్తు చేశారు. ఫరూక్ నంద్యాలకు వచ్చిన తర్వాత యోగా, పిరమిడ్ కేంద్రాల నిర్వాహకులతో కూర్చొని మాట్లాడతామన్నారు.

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే ఊరుకోను

- ఆక్రమణకు గురవుతున్న మున్సిపల్ స్థలాలను కాపాడండి
- ఆయుష్ యోగా - పిరమిడ్‌లను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



పిరమిడ్ కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న భూమా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ప్రభుత్వా నికి చెడ్డ పేరు తీసుకొని వస్తే ఊరుకునేది లేదని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరె డ్డి స్పష్టం చేశారు. నంద్యాల మున్సిపాలిట లో మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురవు తున్నాయని ఆయా స్థలాలను కాపాడాలని కోరారు. ఆదివారం ఆయన ఆయుష్ యో గా, పిరమిడ్ కేంద్రాలను సందర్శించారు. మున్సిపల్ పార్కులో ఎన్నో ఏళ్ళుగా నిర్వహిస్తున్న ఆయుష్ యోగా కేంద్రానికి మున్సిపాలిటి మతం రంగు పులిమిన విషయం జిల్లా కేంద్రంలో దుమారం రేపిన విషయం పాఠకులకు విధిత మే. అక్రమ నిర్మాణాలంటూ 24 గంటల్లో తొలగించాలని కమిషనర్ నిరంజన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో భూమా ఆయుష్, పిరమిడ్ కేంద్రా లను సందర్శించిసభ్యులతో మాట్లాడారు.సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయుష్ యోగా, పిరమిడ్ సెంటర్లను మున్సిపాలిటి తొలగిస్తామనడం సరికాదన్నారు. నంద్యాలలో ఎన్నో మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. వాటి గురించి పట్టించుకోకుండా యోగా, పిరమిడ్ సెంటర్లను కూల్చాలనడం ఎంత వరకు సమంజసమో మున్సిపల్ అధికారులు ఆలోచించాలని కోరారు. కొద్దిరోజుల క్రితం ఒక ప్రార్థనా మందిరం వద్ద అరసెంటు మున్సిపల్ స్థలం నిర్వాహకులు చిన్న వరండా నిర్మిస్తే మున్సిపాలిటి దాన్ని కూల్చి వేసిందని గుర్తు చేశారు. మున్సిపల్ స్థలాలను కబ్జా చేసే వారిని వదిలేసి ప్రజలకు ఉపయోగపడే వాటిని కూల్చివేస్తామనడం అధికారులు పునరాలోచించాలన్నారు. ప్రభుత్వానికి ఏ అంశంలో చెడ్డ పేరు తేవాలని ప్రయత్నిస్తే అడ్డుకుంటామన్నారు. పార్కు అభివృద్ధికి నిధులు మంజూరయితే యోగా, పిరమిడ్ కేంద్రాలను మున్సిపాలిటి ఆధ్వర్యంలో నిర్వహించి అభివృద్ధి చేయాలని కోరారు.

# శాంతి,భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్‌సెర్చ్

రూరల్ సిఐ కంబగిరి రాముడు



గ్రామస్థులతో మాట్లాడుతున్న సిఐ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ రూరల్ సిఐ కంబగిరి రాముడు అన్నారు.మండలం లోని గొడిగెనూరు గ్రామంలో ఆదివారం తెల్లవారుఝామున భారీ పోలీసు బలగాలతో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.గ్రామంలోని వివిధ రాజకీయ నాయకుల, రౌడీషీటర్లు, అనుమానితుల,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు.ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు.ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు.మట్కా, పేకాట,తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సరైన ధృవపత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణ సిఐ చిరంజీవి,సిరివెళ్ళ సిఐ వంశీధర్,ఎస్ఐలు రమేష్ రెడ్డి ,హరిప్రసాద్,నగీనా,రామాంజనేయుల రెడ్డి,వరప్రసాద్,చిన్నపీరయ్యయాదవ్, వెంకటేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెసరవాయి గ్రామంలో కార్డెన్ సెర్చ్

**గడివేముల మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా ఆదేశాల మేరకు నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం సీఐవి.కిరణ్ కుమార్ రెడ్డి గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ సీ.సీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో క్యూఆర్టి టీం సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి ఆదివారం తెల్లవారుజామున గడివేముల మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన పెసరవాయిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు.



అనంతరం పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో ప్రశాంతత నెలకొల్పే విధంగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని వాటికి గ్రామస్తులు సహకరించాలని, మీరు గొడవలకు,అల్లర్లకు పోకుండా శాంతియుతంగా జీవనం సాగించాలని, ఏదైనా అనుకోని సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు.అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగేటువంటి నేరాలు సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు మొదలగు పరిస్థితుల గురించి అవగాహన కల్పిస్తూ ఎవరైనా నేరాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని పోలీసు అధికారులు హెచ్చరించారు. నిరంతరం కార్డెన్ సర్చ్ ఆపరేషన్లు కొనసాగుతుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు సలీం భాష, వెంకటేశ్వర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుతపులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించిన ఫారెస్టు అధికారులు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామానికి సమీపంలో ఉన్న కత్తులు గొట్టు అనే సమీ పంలో శనివారం సాయంత్రం చిరుతపులి సంచరించినట్లు కళ్ళార చూసిన ప్రజలు వెంటనే ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఫారెస్టుఅధికారులు ఆదివారం మేకడోనా గ్రామానికి చేరుకొని కత్తులగొట్టు వద్దకు వెళ్లి చిరుతపులి సంచ రించిన ప్రదేశాన్ని ఫారెస్టు అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా ఫారెస్టు అధికారి నదిముల్లా.రామ్మోహన్ మాట్లాడుతూ చిరుత పులులు ఒకే చోట ఉండవని కొండలు గుట్టలు తిరుగుతూనే ఉంటాయని ప్రజలు భయాందోళనకు గురికావద్దని చెప్పారు.ఇంకా ఏమైనా చిరుతపులులు ఉన్నట్లు తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు.ఆ కొండలవైపుకు ప్రజలు వెళ్ళవద్దని అల్లరి కూడా చేయవద్దని ప్రజలకు వారు తెలియజేశారు ఫారెస్టు అధికారుల వెంట ఫారెస్టు చైర్మన్ నౌలకల్ మానప్ప. తిమ్మారెడ్డి. మేకడోనా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలో క్రీడలకు పెద్దపీట..ఎన్ఎండి ఫిరోజ్



68వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ బాలబాలికల పోటీలను ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్, డీఈఓ సుధాకర్‌రెడ్డిలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాల బాలికల ఫెన్సింగ్ క్రీడలు నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డిలు పోటీలను ప్రారంభించారు. నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉర్దూ డీఐ అస్మదీన్, నంద్యాల ఎంఈఓ బ్రహ్మానాయక్, మహానంది ఎంఈఓ రామసుబ్బయ్య, శిరివెళ్ల ఎంఈఓ శంకర్‌ప్రసాద్, కోవెలకుంట్ల ఎంఈఓ వెంకట్రామిరెడ్డితో పాటు ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సుధాకర్‌లు హాజరయ్యారు. 13జిల్లాల నుంచి సుమారు 350మంది క్రీడాకారులు 50మంది క్రీడాధికారులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రీడలను చాలా అభివృద్ధి చేశామని ప్రస్తుతం కూడా నంద్యాల పట్టణంలో కూడా క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని క్రీడాకారులకు వసతులు సమకూరుస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో క్రీడాకారులకు మంచి గుర్తింపు ఇస్తుందన్నారు. 13జిల్లాల నుంచి క్రీడాకారులు నంద్యాలకు రావడం చాలా సంతోషంగా ఉందని ఈరాష్ట్రస్థాయిపోటీలకు నంద్యాలఆతిథ్యంఇవ్వడం సంతోషకరమన్నారు. క్రీడాకారులు అందరూ బాగా ఆడాలన్నారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి గిడ్డయ్య, ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏపిరెడ్డి, నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, నాగరాజు, ఫెన్సింగ్ కోచ్‌లు నంద్యాల మహేష్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



# క్రైమ్ స్పాట్

## ఏటీఎం వద్ద ఘరానా మోసగాడు

- గుర్తించిన బాధితులు - పోలీసుల అదుపులో నిందితుడు కార్తీక్



మోసగాడు కార్తీక్ (ఫైల్‌ఫోటో)

**కర్నూలు క్రైమ్, మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్.వి కాంప్లెక్స్ సమీపంలో ఉన్న స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఏటిఎం వద్ద ప్రజలను మోసం చేసి డబ్బులు కొట్టేస్తున్న మోసగాడిని స్థానికులు రెండో పట్టణ పోలీసులకు అప్పచెప్పారు. వివరాల్లోకెళ్తే తాండపాడుకు చెందిన కార్తీక్ అనే యువకుడు ఉత్తిరీత్యా పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్నాడని ఎవరైనా స్టేట్ బ్యాంకు వద్ద బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేయడానికి వస్తే మీరు డబ్బులు నాకు ఇవ్వండి నేను మీకు ఫోన్ పే చేస్తాను.. ఏటిఎంలో డిపాజిట్ చేస్తే అకౌంట్లోకి సరిగ్గా వెళ్ళవని మాయమాటలు చెప్పి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని ఉడా ఇస్తూ ఉండేవాడు. శనివారం బ్యాంకు వద్ద డిపాజిట్లు చేయడానికి వచ్చే స్థానికులను కార్తీక్ మోసం చేస్తుండగా ఓ వ్యక్తి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని రెండో పట్టణ పోలీసులకు అప్పగించాడని తెలిపారు. ఈ సందర్భంగా రెండవ పట్టణ సిఐ నాగరాజారావు మాట్లాడుతూ,ఇతని చేతిలో మోసపోయిన వారు ఎవరైనా ఉంటే జాగ్రత్త పడాలని తమను ఆశ్రయించాలని ఆయన కోరారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్తీక్ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు రెండవ పట్టణ సిఐ తెలిపారు.

## మద్యం విక్రేత అరెస్ట్

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో కార్డన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. కార్డన్‌సర్చ్‌లో భాగంగా అంకిరెడ్డిపల్లె గ్రామంలోని చింతలాయపల్లె రోడ్డులో గల దానమయ్య ఇంటి వద్ద 20లీటర్ల నాటు సారాయి దొరకగా దానమయ్య (బొంగు) అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు కొలిమిగుండ్ల సి.ఐ రమేష్ బాబు తెలిపారు.



## 48 మద్యం బాటిళ్ళుస్వాధీనం ..వ్యక్తి అరెస్ట్



**దొర్నిపాడు,మేజర్ న్యూస్ :** మండలంలోని చాకరాజువేముల గ్రామంలో ఆదివారం దాడులు నిర్వహించి 48 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ. వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకరాజువేముల గ్రామానికి చెందినహుసేన్ అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ ఐ.వెంకటేష్ ,ఏఎస్ఐ. ప్రతాప్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి హుసేన్ ఇంట్లో తనిఖీలు నిర్వహించి హుసేన్ వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 48మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లుఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ .వెంకటేష్ ,ఏ ఎస్ ఐ. ప్రతాపరెడ్డి ,కానిస్టేబుల్ రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు .

## ఆలూరులో రూ.48 లక్షలతో సిసి రోడ్లు పనులు..

భూమిపూజ చేసిన టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్..



ఆలూరు లో సిసి రోడ్లకు భూమి పూజ చేస్తున్న వీరభద్ర గౌడ్.

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు పట్టణంలో ఎల్లార్తి రోడ్డు నందు మద్రిస్వామి మఠం ఏరియాలో 48 లక్షల రూపాయల తో సిసి రోడ్డు పనులకు, గోకుల షెడ్లకు ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ చేతుల మీదుగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఇన్నాళ్లు ప్రభుత్వ సొమ్మును వైసీపీ నాయకులు లాగేసుకున్నారని ఇసుక,అక్రమ మద్యం వాటితో కోట్లు కూడగట్టారని కానీ ఏపీ సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు ఇసుక,అక్రమ మద్యంలలో తలా దూర్చరాదని వార్నింగ్ ఇచ్చారని అన్నారు.ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పి టీడీపీకి పట్టం కట్టారని అన్నారు.అలాగే టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ నెల 26 నుండి సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో అధికారులు,టీడీపీ నాయకులు నరసప్ప, ముద్దరంగయ్య, రామాంజనేయులు,రంగయ్య,హనుమప్ప,నెట్టేప్ప,మసాల జగన్ ,బాలరాజు,గోవిందులు ఆర్టిఏస్ ట్రైనర్ యంకన్న పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలతో పల్లెలు పరుగులు పెడుతున్నాయి- ఎమ్మెల్యే బీవీ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి


నీటిట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలు అభివృద్ధి పనులతో పరుగులు పెడుతున్నాయని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దనేలటూరు, గుల్లమొరుసు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. పెద్దనేలటూరు గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ.96.8 లక్షలతో నిర్మించే నీటి ట్యాంక్ కు భూమిపూజల చేశారు.రూ.20 లక్షలతో ఏర్పాటు చేసే సీసీరోడ్డుకు, గోకులం షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే గుల్లమొరుసు గ్రామంలో రూ.40 లక్షల తో పెద్దవి దివీడు, చిన్నమరివీడు గ్రామాల అప్రోచ్ రోడ్డుకు కూడా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి మహర్ధశంగా మారిందన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని అందులో బాగంగా నే ప్రతి గ్రామంలో ఓహెచ్ఎర్ ట్యాంక్లను నిర్మించేందుకు భూమి పూజలు చేస్తున్నామని తెలిపారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి ఉచితంగా కొళాయిని అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాలలోని రైతులకు సాగు నీరందించేందుకు గాను తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అలాగ గ్రామ పంచాయతీల అభివృద్ధి కసం 15వ ఆర్థిక సంఘం నిధులకు పంచాయతీకే కూటమి ప్రభుత్వం విడుదల చేసిం దన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో గ్రామాణ ప్రాంతాల ప్రజలు అభివృద్ధి పనులకు నోచుకోక ఇబ్బందులు పద్దారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి, టీడీపీ నాయకులు నజీర్, తిరుపతయ్యనాయుడు,మాజీసర్పంచ్‌వీరన్న, బసరాజుస్వామి, శేషప్పనాయుడు, శిల్పిశ్రీనివాసులు, రాముడు, రామాంజినేయులు, గోపాల్, సోమన్న. నారాయణ, రాజశేఖర్, చిన్ననేలటూరు నాగన్న,హరికృష్ణదానమయ్య,ఎర్రన్నటీడీపీనాయకులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

### 235 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



మాట్లాడుతున్న డాక్టర్ హేమంత్ కుమార్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** సమాజ అభివృద్ధికి రోటరీ క్లబ్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కంటి వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్.కె కంటి వైద్యశాల నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 235 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా 62 మందికి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఎమ్మిగనూరు అధ్యక్షులు కేఆర్ నటరాజ్ రెడ్డి, రోటరీ క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ చిన్నప్ప రెడ్డిలు మాట్లాడుతూ 220 దేశాలలో అనేక సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ ముందంజగా ఉందని, భారతదేశంలో పోలియోను పారద్రోలిన ఏకైక స్వచ్ఛంద సేవా సంస్థ రోటరీ క్లబ్ వారు అనేక సేవా కార్యక్రమాలకు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాలకొండయ్య, విశ్రాంత ఆర్టిఐ కె ఆర్ నరసింహ రెడ్డి, వజ్రగిరి రాచోటప్ప, క్లబ్ ఉపాధ్యక్షులు యం సి శివకుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు, కోశాధికారి బైలుప్పల షఫీయుల్లా, సహాయ కార్యదర్శి కురువ బీరప్ప, ఏపీ షాప్ మాజీ చైర్మన్ మాచాని వెంకటేష్, ప్రముఖ న్యాయవాది గురురాజరావు, కెఆర్ శ్రీనాథ్ రెడ్డి, నరహరి శ్రీనివాసరెడ్డి, మహానందయ్య శెట్టి, కౌన్సిలర్లు కేశవరెడ్డి, శివ ప్రసాద్, లలిత్ జైన్, మోహన్ రెడ్డి, రోటరీ క్లబ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** రాష్ట్ర మంత్రి వర్యులు బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధుల కింద సిమెంట్ రోడ్లు మరియు కాల్వలు మంజూరు చేయడమైనది. జమ్మిరెడ్డి కాలనీ, బంగారమ్మ తోట, కీరంబాగ్, ఎన్.జి.ఒ కాలనీ, వృద్ధాశ్రమం ఏరియా నందు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల సందర్భంగా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌బురానుద్దీన్, ఎంపిడివొవెంకటరమణ, పంచాయితీరాజ్ ఎ.ఈ రమణయ్య, ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మైనింగ్ ప్రదేశాన్ని పరిశీలించిన అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్



**వెల్దుర్తి,మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోగల ఎస్ బోయిన పల్లి గ్రామ పరిసర ప్రాంతంలో నిర్వహిస్తున్నటువంటి నర్సింగ్ కాంతారెడ్డి సర్వే నెంబర్ 29 లో జరుగుతున్నటువంటి మైనింగ్ ప్రదేశాన్ని శనివారం అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా భూగర్భ గనుల శాఖ డిడి రవిచంద్ మాట్లాడుతూ మైనింగ్ నిర్వహిస్తున్నటువంటి వివిధ పనులను పరిశీలించి సిబ్బందితో సమావేశమై మైనింగ్ సంబంధిత రికార్డులను పరిశీలించి సంబంధిత మైనింగ్ యాజమాన్యానికి సరియైన సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనింగ్ కలెక్టర్ మరియు భూగర్భ గనుల శాఖ డిడి రవిచంద్ మరియు మైనింగ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## టి.జి భరత్ కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంత్రి బి.సి దంపతులు



నిశ్చితార్థ వేడుకల్లో బి.సి దంపతులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** రాష్ట్ర మంత్రి వర్యులు టి.జి భరత్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలు గ్రాండ్ పార్క్ హయాత్ గోవా రిసార్ట్‌లో ఆదివారంనాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మ , న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్, విద్యుత్‌శాఖా మంత్రి పొట్టిపాటి రవి, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రకాష్ పాల్గొన్నారు.

## యాగంటి ఈ.ఒగా బాధ్యతలు చేపట్టిన బి. చంద్రుడు


ఈ.ఒను సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం ఈ.ఒగా బి. చంద్రుడు ఆదివారంనాడు బాధ్యతలను చేపట్టారు. గతంలో పని చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి బదిలీ కాగా ఆ స్థానంలో వచ్చిన పి.ఆర్ కె.వి ప్రసాద్ అవినీతి ఆరోపణలతో వైదొలిగారు. ఆ స్థానాన్ని బి. చంద్రుడికి దేవాదాయశాఖ కేటాయించడం జరిగింది. ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించడంతో ఆలయ అర్చకులు, సిబ్బంది వారిని సత్కరించారు.

## ఆది దంపతులకు శాస్త్రోక్తంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల దేవస్థానంలో శ్రీస్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో సర్కారి సేవగా జరిపించబడుతోంది.ఈ క్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్వి ఘ్నంగా జరగాలని మహా గణపతిపూజ జరిపించి అనంతరం శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రో క్తంగా షోడశోపచారపూజలు జరిపించారు.అధికా రులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.




# హిందూ సమాజంలో వృత్తులను బట్టి మాత్రమే కులాలు

**– విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సామాజిక సమరత ప్రముఖ్ దేవ్‌జీభాయ్‌రావత్**

**కర్నూలుకల్చలర్, మేజర్‌న్యూస్:** హిందూ సమాజంలో వృత్తులను బట్టి మాత్రమే కులాలు ఏర్పాడ్డాయని, కులాలు మధ్య హెచ్చు, తగ్గులు లేవని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సామాజిక సమరత ప్రముఖ్ దేవ్‌జీభాయ్‌రావత్ అన్నారు. ఆదివారం నగరంలోని భరతమాత ఆలయంలో కుల సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కులానికి సాటి కులం అవసరం ఉందన్నారు. ఏ సమాజాన్నైతే తక్కువ జాతి అంటున్నారో ఆయా కులాలు లేకపోతే ఎక్కువ జాతి కులాలు అనబడే వారు సుఖంగా జీవించలారా అనిప్రశ్నించారు. తక్కువ జాతి అని పిలువబడే సమాజంలో ఎంతో మంది మహానుభావులు జన్మించారన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు టీసీ.మద్దిలేటి మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చు పెట్టే వారి నుంచి మన కులాలు రక్షించబడాలంటే కులాలు కలవడమే ఒక్కటే మార్గమన్నారు. గడప లోపలే కులం-గడప దాటితే హిందువులం అన్న నినాదాన్ని సమాజానికి అందించాలన్నారు. పండుగ దినాల్లో ఒక కులం వారు మరో కులాన్ని తమ ఇళ్లకు భోజనానికి ఆహ్వానించి వారితో కలిసి భుజించాలన్నారు. మనం కూడా వారి ఇళ్లకు వెళ్లి భోజనం చేయాలని పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న దేవ్‌జీభాయ్‌రావత్

# ఎప్పుడు ఊడునో..ఎవరి బుర్ర పగులునో..

**వర్షం వచ్చిందంటే అంతా చిత్తడి చిత్తడే..**
**బీటలు బారిన పంచాయితీ కార్యాలయ గోడలు**
**నూతన పంచాయితీ కార్యదర్శికి సవాలు**
**మారిన కార్యాలయం**
**జిల్లా అధికారులు కాస్త వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంపై ఓ లుక్కేయండి**



వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం


బీటలు బారిన కార్యాలయ గోడ


పెచ్చులూడిపోయి ఇనుపచువ్వలు బయటపడిన కార్యాలయ దిమ్మె

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** గతంలో ఉత్తమమైన ఆదర్శ గ్రామంగా పేరొందింది. ఎందరో అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహించారు. మరెందరో ఆయా పార్టీల నాయకులకు మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం ఆతిధ్యం ఇచ్చింది. అలాంటి మేజర్ గ్రామ పంచా యితీ నేడు ఎప్పుడు పైకప్పు పెచ్చులు ఊడునో....ఎవ్వరి బుర్ర ఎలా పగులునో అనే స్థితికి చేరిందనే చెప్పాలి. పత్తికొండ నియోజకవర్గం, వెల్దుర్తి మేజర్ గ్రామ పంచా యితీ కార్యాలయం దుస్థితిని చూస్తే ఔరా అంటూ నోటి మీద కాదు..ఏకంగా తలమీదే చెయ్యేసుకునే అద్వాన స్థితిలో ఉందనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. గ్రామ పంచాయితీ కార్యాలయం నందు విధులు నిర్వహిం చే సిబ్బంది గాని, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు గాని దినదిన గండంగా ఉంది. ఎప్పుడు, ఏ పైకప్పు పెచ్చులు ఊడి ఎవ్వరి తలపై పడుతాయోనన్న భయంతో కింద కూర్చిలో కూర్చున్న అధికారులను చూడటం కంటే పైకప్పు నుండి అప్పుడా ఇప్పుడా అంటూ ఊడిపడే పెచ్చులను చూడటానికి ప్రజలు, స్థానిక సిబ్బంది పనిగా మారిందనే చెప్పాలి. అదేవిధంగా ఈ మధ్య కాలంలో వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా వచ్చినటువంటి అధికారికి సైతం కార్యాలయ సమస్య అతిపెద్ద తలనొప్పిగా మారింది. తాను ప్రజల సమస్యలు పరిష్కరించాలో లేక గ్రామ పంచాయితీ కార్యాలయం సమస్యను పట్టించుకోవాలో అర్థంకాని పరిస్థితుల్లో పంచాయితీ కార్యదర్శి మిన్నకుండిపోవడం బాధాకరమనే చెప్పాలి.కావున జిల్లా పంచాయితీశాఖ అధికారులు కాస్త వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వైపు ఒక లుక్కేసి, కార్యాలయ దీనస్థితిని గమనించి, నూతన కార్యాలయాన్ని నిర్మించేందుకైనా చర్యలు చర్యలు తీసుకోవాలంటూ మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

## మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై క్విజ్ టాలెంట్ షో


బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** హదియా మకాతిప్ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర క్విజ్ టాలెంట్ షో నంద్యాల జిల్లా గ్రాండ్ ఫైనల్ క్విజ్ పోటీలు ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అరుణోదయ యుపి స్కూల్లో ఆవరణలో ఆంధ్ర, తెలంగాణ కోఆర్డినేటర్ మక్బుల్ హుస్సేన్,దొర్నిపాడుమండలం కోఆర్డినేటర్ హాఫీజ్ ఉస్మాన్‌భాష ఆధ్వర్యంలోనిర్వహించారు. నంద్యాల జిల్లాలోని 50 మంది విద్యార్థులు, బనగానపల్లె సయ్యద్ మొహిద్దీన్ ఖాద్రి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎస్ హుస్సేన్ భాష, ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు, ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ భాష పాల్గొని విజేతలకు జ్ఞాపికలు మెడల్స్ సర్టిఫికెట్స్ నగదు బహుమతి ప్రధానం చేశారు. నంద్యాల జిల్లా ప్రథమ విజేత ఎస్ఎండి అరిఫ్ హుస్సేన్‌కు జ్ఞాపికను, మెడల్ సర్టిఫికెట్ 3000 నగదును అందజేశారు. బనగానపల్లె లాల్ మస్జిద్ చెందిన విద్యార్థి నంద్యాల జిల్లా ద్వితీయ విజేత దొర్నిపాడు చెందిన విద్యార్థిని జామియా మసీదు చెందిన విద్యార్థిని జ్ఞాపికను మెడల్ సర్టిఫికెట్ 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది. నంద్యాల జిల్లా తృతీయ విజేత బనగానపల్లె లాల్ మసీద్ చెందిన విద్యార్థి సయ్యద్ అజీముద్దీన్ కు జ్ఞాపికను సర్టిఫికెట్ మెడల్ 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది. షోలో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.

## టీడీపీ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**★ తాలూక ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ**

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** టీడీపీ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి జరగడం సాధ్యమని ఆలూరు తాలూక ఇన్‌చార్జి వీరభద్రగౌడ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా హోన్నూర్ క్యాంఫ్ గ్రామం ప్రధాన రస్తాకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్ల 70 లక్షలతో నిధులను కెటాయించారు.ఆ రస్తాకు ఆదివారం భూమి పూజను చేపట్టారు.ఆదేవిధంగా హొళగుంద పట్టణంలో రూ.50 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్లుకు భూమి పూజను చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఆధ్వాన్నంగా ఉన్న రోడ్లను మరమ్మత్తుకు ప్రభుత్వం నిధులను సమకూర్చిందని చెప్పారు.గ్రామాల్లో అభివృద్ది పనులను చేపట్టి పల్లెలను వెలుగులోకి తీసుకొస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మిక్కిలినేని శివప్రసాద్, శ్రీనివాసులు,విజయ్‌కుమార్, వేణుగోఫాల్,రమేశ్, పంపాపతి, ఎర్రిస్వామి, కాడ సిద్దప్ప,దిడ్డి వెంకటేశ్,ఆదాం, బిజేపి ప్రసాద్,జేఈ యమునప్ప,ఏపిఒ భక్తవత్సలం,గ్రామ కార్యదర్శి రాజశేఖర్,కాంట్రాక్టర్ రఘునాథ్‌రెడ్డి, టీడీపీ,బిజేపీ, జనసేనా,కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.


హొళగుందలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజను చేస్తున్న దృశ్యం

## ముగిసిన పల్లెపండుగ వారోత్సవాలు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. మండల పరిధిలోని కొత్తకోట, కె.సింగవరం గ్రామ పంచాయితీలలో ఆదివారం పల్లెపండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్ర మంలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశా రు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ఏపీవో రామన్న మాట్లాడుతూ పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి ప్రగతి సాధించాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో మన రాష్ట్రానికి ఉపాధి హామీ పథకం ద్వారా భారీగా నిధులు కేటాయించారు. అందులో భాగంగా గ్రామాలను ప్రగతి పథంలో నడిపేందుకు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. సిసి రోడ్లు, డ్రైనేజీలు, అన్న తోటలు, మినీ గోకులం షెడ్లు నిర్మించి గ్రామాలను అభివృద్ధి వైపు నడిపేందుకు పల్లె పండుగ కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది. ఆగస్ట్ 23న గ్రామ సభల ద్వారా గుర్తించిన పనులకు పల్లె పండుగ కార్యక్రమము ద్వారా అక్టోబర్ 14 నుండి 20 అక్టోబర్ వరకు ఈ కార్యక్రమము ద్వారా రాష్ట్రంలో అన్ని గ్రామాలలో భూమిపూజ చేసి పలు అభివృద్ధి పనులను మొదలు పెట్టారు. అందులో భాగంగా అధికారులు గ్రామసర్పంచ్‌తో కలిసి కొత్తకోట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు భూమిపూజ నిర్వహించారు. అనం తరం సింగవరం గ్రామంలో పండ్ల తోటల నిర్మాణంలో భాగంగా నిమ్మ తోట పెంపకం కొరకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ రామన్న, రంగస్వామి, పం చాయతీ కార్యదర్శి బేగ్, వీఆర్వో శ్రీనివా సులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనిల్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు మురళీమోహన్, ఉమామహేశ్వరి, సర్పంచ్ కె.శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ యశోద,తెలుగుదేశం నాయకులు బోయ హరికృష్ణ, వెంకటేష్,జయపాల్, వడ్డే శివ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**తుమ్మలూరు కృష్ణరావుపేటలో**
**నూతన సిమెంట్ రహదారులు ప్రారంభం**

**పాములపాడు మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాలు మండల పరిధిలోని తుమ్మలూరు కిష్టరావుపేట గ్రామంలో జెడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది పల్లె పండుగ కార్యక్రమానికి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో 23.50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి నాయకులు అధికారులతో కలసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. పల్లెల్లో పండుగ వాతావరణం తెచ్చేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆనాడు చంద్రబాబు స్ఫూర్తితో గ్రామాల్లో రోడ్లు వేశారని, జగన్ ప్రభుత్వం వేల కోట్ల కేంద్రం నిధులను ఖర్చు చేయకుండా దారి మళ్లించారని ఆరోపించారు. . గతంలో పంచాయతీ ఆఫీస్‌లకు పార్టీ రంగులు వేసుకున్నారని విమర్శించారు. పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అంటే ఏమి టో గ్రామ స్వరాజ్యం ఏమిటో చూస్తారని ఎమ్మెల్యే అన్నారు. వాలంటరీ వ్యవస్థను పూర్తిగా రాజీనామా చేసి పార్టీ కార్యకర్తల తిప్పుకున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి చెందిందని ఇప్పుడేమో వాలంటరీ వ్యవస్థాను రద్దు చేశారని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు మసీదులు చర్చి టెంపుల్స్ వాటి మరమ్మత్తులకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో విమలమ్మ, పిఆర్ డిఈ రామ్మోహన్ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్ టిడిపి నాయకులు మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ ఎంపీటీసీ హాజరంబి ,మండల రవీంద్రారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటస్వామి, రామకృష్ణ, ఇబ్రహీం, ఏసేపు, తిమ్మారెడ్డి, రాయపాటి గోవిందు, వెంకటేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రావు, మధు కృష్ణ, చల్ల దామోదర్‌రెడ్డి,భీమశేఖర్,జనసేనరాము,హుస్సేన్ భాష, టిడిపినాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





సూర్య

సోమవారం | 21 అక్టోబరు 2024

# మార్పులో మహా మాయ..

**ఆదోని కబ్జాలో కొత్త కోణం..**
**వైద్యుడి ఉదంతం పై విపక్షాల ధ్వజం..**
**ఎమ్మెల్యే ఇంట్లో వైద్యుడి మాకాం..**
**పార్థన్న పెదవి విప్పాలంటూ విమర్శలు..**

**ఆదోని మేజర్ న్యూస్ :** కబ్జాలతో కుమిలిపోయిన ఆదోని ప్రాంతానికి పార్థసారథి మిత్రుడు కొత్తకోణం కనిపెట్టారని విపక్షాల నాయకులు మండిపడ్డారు. ఆదివారం ఆదోనిలో వైసిపి, చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ యాదవ్ విడివిడిగా పార్థసారథి పై విమర్శనాస్త్రాలు సంధించారు.ఆయన మిత్రుడు చేసిన కబ్జా ఘనకార్యంపై ఎమ్మెల్యే పార్థసారథి పెదవి విప్పాలంటూ డిమాండ్ చేశారు. మౌనం అంగీకారాన్నితలపిస్తోందని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే సహకారం లేకపోతే డాక్టర్ రవి కిరణ్ ఇంతటి ఘనకార్యం ఎలా చేస్తారని దుయ్య పెట్టారు.ఎమ్మెల్యే పేరును ఉపయోగించుకునే రిజిస్టర్ అధికారులను లోబర్చుకుని స్థలం కబ్జా చేసి రిజిస్టర్ చేయించారని విమర్శించారు. ఇన్నాళ్లు ఆదోనిలో కబ్జాల పేరు పదే పదే పలికి ప్రజలను నమ్మించి అధికారం వచ్చాక తన మనుసుల చేత ఎమ్మెల్యే పార్థసారథి కొత్త రకం తో కబ్జాలు చేస్తున్నారని మండిపడ్డారు. మార్పు చేస్తానని చెప్పి ఎమ్మెల్యే ఈ రకం మహామాయ చేసి చూపిస్తారని ప్రజలు ఆశ్చర్యపోతున్నారని తెలిపారు.


మాట్లాడుతున్న వైసిపి నాయకులు చంద్రకాంత్ రెడ్డి

**వైద్యుడును అరెస్టు చేసేదాకా పోరాడుతాం..**
**వైసిపి :** ఆధార్ కార్డును మార్చేసి, స్థలం కబ్జా చేసి రిజిస్టర్ చేయించిన ఎమ్మెల్యే పార్థసారథి మిత్రుడు ప్రభుత్వ వైద్యుడు అయిన డాక్టర్ రవికిరణ్ ను అరెస్టు చేయాలని వైసిపి నాయకులు చంద్రకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కబ్జాలో ఇంతవరకు ఎక్కడా వినని, కనని కొత్తకోణాన్ని పార్థసారథి మనుషులు ఆదోనికి పరిచయం చేశారని తెలిపారు. వైద్యుడు రవికిరణ్ పై క్రిమినల్ చర్యలు తీసుకునే దాకా ఆ స్థలం నిజమైన యజమానులకు చేరే దాకా వైసిపి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో చంద్రకాంత్ రెడ్డి తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఇంచార్జ్ రమేష్ యాదవ్

**ఆదోనిని భ్రష్టు పట్టిస్తారా.. కాంగ్రెస్ :** ఆదోని కబ్జాల మయమైందని మాయ మాటలు చెప్పి మీరే కబ్జాలకు పాల్పడితే ఎలా అంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎమ్మెల్యే పార్థసారథి పై విరుచుకుపడ్డారు. స్థలం కోసం కోట్లు కొట్టేయడానికి తల్లిదండ్రుల పేర్లనే ఆధార్ కార్డులో మార్పు చేసి మాయ చేసి అధికారులను లోబరుచుకుని రిజిస్టర్లు చేయించిన వ్యక్తిని ఎమ్మెల్యే పార్థసారథి తన ఇంట్లో ఉంచుకుని కాపాడుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేకు నిజాయితీ ఉంటే వెంటనే తన మిత్రుడిని అరెస్టు చేయించి స్థలం యజమానులకు స్థలం అప్పు చెప్పాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉండి పోరాడుతామని తెలిపారు. సమావేశంలో మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరులో ముగిసిన పల్లె పండుగ..



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** టిడిపి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల16వతేదినుండి చేపట్టిన పల్లే పండుగ గ్రామ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం పెద్దకడుబూరు మండలంలో ఆదివారం నాడు ముగిసింది. మండలంలో 20 గ్రామ పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సుమారుగా రూ2.కోట్లా 50 లక్షలతో సిమెంట్‌రోడ్లు. డ్రెయినేజీ నిర్మాణం వంటి పనులకు అధికారులు. టిడిపి కూటమి నేతలు ఆయా గ్రామ పంచాయతీల్లో భూమి పూజ చేశారు. అయితే ఈ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని ఎంపిడిఓ జయరాముడు. మండల పంచాయ తీ రాజ్ ఎఇ టిడిపి కూటమి నేతలు తెలిపారు.

# పంట నష్టపోయిన రైతును ఆదుకుంటాం..

**మనేకుర్తిలో జొన్న పంట రైతును పరామర్శించిన టిడిపి నాయకులు..**

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలం మనేకుర్తి గ్రామానికి చెందిన రైతు ఎల్లమ్మ జొన్న పంటను కొందరు దుండగులు గడ్డి మందు కొట్టి పంటను కుళ్ళిపోయేలా చేయడంతో టిడిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడు, ఉచ్చీరప్ప, రాష్ట్రబిసి సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్,మండల కన్వీనర్లు విజయ్,అశోక్, సుధాకర్,విష్ణు రెడ్డి, ఎంపిటిసి రజని,కిష్టప్ప,వెంకటేష్ చౌదరి, రామారావు నాయుడు, ముత్యాల రెడ్డి లు పంటను పరిశీలించి రైతు సమస్యను టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు.అలాగే నష్టపోయిన రైతుకు 10 వేలు పరిహారం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరుగుతుందని వ్యక్తులపై తగాదాలు ఉంటే పరిస్కారం చేసుకోవాలని కానీ పంటలను నాశనం చేయడం తగదని అన్నారు.పంటలను నాశనం చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారుతి, వెంకన్న,దేవేంద్రలు పాల్గొన్నారు.



# చదువు తక్కువ.. ఫీజులు ఎక్కువ..

**- ఏవిఆర్ ప్రైవేట్ పాఠశాలలో నిలువుదోపిడి**
**- విద్యాసంస్థలపై కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు**

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** తమ పిల్లలు బాగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రుల ఆశలను ఆసరగా తీసుకొని ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ, ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాయి.ఫీజులు, పుస్తకాల ధరలు అమాంతంగా పెంచేశాయి. పత్తికొండ పట్టణంలో ఉన్న ప్రైవేట్ ఏవిఆర్ పాఠశాలలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు వందల సంఖ్యలో చదువుతున్నారు.ఈ పాఠశాలలో చదువు తక్కువ ఫీజులు ఎక్కువని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఆవేమి పట్టించుకోని యజమాన్యం పుస్తకాలు ధరలు, ఫీజులు అమాంతంగా పెంచేశారని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఐఐటి ఒలంపియాడ్ రక రకాల కోర్సుల పేరుతో ఏవిఆర్ పాఠశాల యజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ, నిలువుదోపిడి చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను మధ్య పెడుతూ,




అధిక ఫీజుల పుస్తకాల పేరుతో నిలువుదోపిడి చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాల్సిన మండల విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలపై కన్నెత్తి కూడ చూడడం లేదని స్థానిక ప్రజలు పలు రకాలుగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఏవిఆర్ ప్రైవేట్ పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామ దేవతలకు సల్ల కార్యక్రమం



**ఉయ్యాలవాడమేజర్,న్యూస్ః** గ్రామ దేవతలకు సల్ల చేసే కార్యక్రమాన్ని ఆదివారం గ్రామ పెద్దలు నిర్వహించారు. ఊరికి ఉత్తర దిశలో సందికట్ల దారి అంబలి తయారు చేసి పూజలు నిర్వహించి గ్రామానికి నలు దిక్కుల పోలి చల్లించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు చక్కగా పండాలని కోరుకుంటూ 22వ తేదీ మంగళవారం గంగా మాతకు గ్రామస్తులు అందరితో కలిసి బోనాల పండుగ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నారని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మూసాని శివరామిరెడ్డి, బోరెడ్డి నర్సిరెడ్డి, బండారు వేణుగోపాల్, ఆలయాల మాజీ ధర్మకర్త కాతా రెడ్డి, బోరెడ్డి సంజమ్మ గారి ఓబుల్ రెడ్డి, దొరవారి గోపాల్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, బుడ్డయ్య గారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల అమ్మకం..!

**- రిటైలర్లపై మాత్రమే దాడులు..జరిమానా**
**- హోల్‌సేలర్లతో అధికారులు కుమ్మక్కు**
**- నెలకు వేలల్లో మున్సిపల్ సిబ్బందికి మామూళ్లు**
**- ప్లాస్టిక్ అమ్మకాలతో కోట్లకు పడగెత్తిన ఉత్తరాది వ్యాపారి**


హోటల్‌లో దాడులను నిర్వహిస్తున్న కమీషనర్(ఫైల్)

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ః** పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రాణాంతక వ్యాధులకు కారకమవుతున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం ఏ మాత్రం తగ్గడం లేదు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా అవసరాలను తీర్చుకోవాలని పర్యావరణ వేత్తలు నెత్తినోరు కొట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. రెండేళ్ల క్రితం వరకు 40 మైక్రాన్లలోపు ప్లాస్టిక్‌ను నిషేధించిన ప్రభుత్వం 2022 డిసెంబర్ 31వ తేది నుండి 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకాలు, వాడకంపై నిషేధాన్ని విధించింది. ప్లాస్టిక్ అమ్మకాలపై నిషే దం అమలులో ఉన్నా ఎమ్మిగనూరు పట్టణంలో మాత్రం యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం కొనసాగుతోంది. అప్పు డప్పుడు మున్సిపల్ అధికారులు చిరువ్యాపారులపై దాడులు నిర్వహించి జరిమానాలను విధిస్తూ 'మమ' అనిపిస్తు న్నారు. దీంతో వ్యాపారులు ఎటువంటి భయం లేకుండా మరుసటి రోజు నుండే ప్లాస్టిక్ కవర్లతో వారి వ్యాపారకలా పాలను ఎప్పటిలాగేనే సాగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని, విక్రయాలను అరికట్టడంతో పాటు ప్లాస్టిక్ వాడకం ద్వారా ఏర్పడే అనర్థాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కలిగించాల్సిన మున్సిపల్ అధికారులు అదేమి తమకు సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకాన్ని వంద శాతం నిషేధించాలని ఆదేశాలు జారీ చేస్తూ స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధాన్ని ఓ అంశంగా చే ర్చడంతో పాటు నిషేదాన్ని పగడ్బందిగా అమలు చేసే పట్టణాలు, నగరాలకు రేటింగ్ పద్ధతిని కూడా పెట్టింది. అయినా స్థానిక మున్సిపల్ అధికారులు మాత్రం చుట్టపు చూపుగా ప్లాస్టిక్‌పై దాడులు నిర్వహిస్తున్నారు.

**రిటైలర్లపై దాడులు..హోల్‌సేలర్లపై మమకారంః** ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వం లేదా ఉన్నతాధికారుల నుండి వత్తిడి వచ్చినప్పుడు మాత్రమే మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వాడకంపై దాడులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. అదీ కేవలం రిటైలర్లు, చిరువ్యాపారుల వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకొని స్వల్ప జరిమానాతో దాడులను ముగిస్తున్నారు. నిత్యం ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు టన్నుల కొద్ది ఎమ్మిగనూరుకు రవాణ అవుతున్నా అవైపుగా మున్సిపల్ అధికారులు కన్నెయడం లేదు. లారీలు, ట్రాన్స్‌పోర్టు సర్వీసుల ద్వారా స్థానిక హోల్‌సేల్ వ్యాపారు లు టన్నుల కొద్ది ప్లాస్టిక్‌ను హైదరాబాద్ నుండి దిగుమతి చేసుకొని గోదాముల్లో భద్రపరస్తున్నా మున్సిపల్ అధికారుల్లో మాత్రం చలనం కనిపించడంలేదు. ఏఏ ప్రాంతాల్లో ప్లాస్టిక్ హోల్‌సేల్ వ్యాపారుల గోదాములు ఉన్నాయో స్థానిక మున్సిపల్ ప్రజారోగ్య శాఖ సిబ్బందికి తెలిసినా దాడులు మాత్రం నిర్వహించరు. కారణం ఆ హోల్‌సేల్ వ్యాపారుల నుండి ప్రజారోగ్యశాఖ అధికారులు, సిబ్బంది తో పాటు పై స్థాయి అధికారి వరకు నెలకు వేలల్లో మా మూళ్లు ముట్టడమే. ఉత్తరాది రాష్ట్రానికి చెందిన ఓ హోల్‌సే ల్ వ్యాపారి భారీ ఎత్తున ప్లాస్టిక్ కవర్లను డంప్(మూడు గోదాముల్లో స్టాక్) చేసుకొని బహిరంగంగానే విక్రయిస్తూ కోట్లకు పడగలెత్తాడు. అనతికాలంలోనే పట్టణంలో ధనవంతులు నివసించే కాలనీలో కోట్లు వెచ్చించి అత్యంత ఖరీదైన 'ఆనంద' నిలయాన్ని నిర్మించుకున్నాడంటే ఏ స్థాయిలో ఆయన ప్లాస్టిక్ విక్రయాలను సాగిస్తున్నాడో అర్థం అవుతుంది. ఈ ఉత్తరాది వ్యాపారిపై మున్సిపల్ అధికారులు మామూళ్ల మమకారంను పక్కనపెట్టి దాడు లు నిర్వహిస్తే 75శాతం ప్లాస్టిక్ వినియోగం పట్టణంలో తగ్గిపోతుందనడంలో అతిశయోక్తేలేదు.


రోడ్డుపై సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు

**ప్లాస్టిక్ తిని మృత్యువాత పడుతున్న పశువులుః** పట్టణంలో ఎడాపెడా వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లను ఆ తరువాత ప్రజలు రోడ్లపైకి విసిరికొడుతున్నారు. తద్వారా పర్యావరణం కలుషితం కావడంతో పాటు పశుగ్రాసం దొరక్క ఆకలితో రోడ్లపై తిరుగుతున్న ఆవులు వాటిని ఆహారంగా తీసుకుని మృత్యువాత పడుతుండటం ఆందోళనను కలిగిస్తోంది. ఇటీవలే ప్లాస్టిక్ తిని ఆనారోగ్యంతో రోడ్డుపై పడ్డ ఆవులకు కొందరు మానవతావాదులు పశువైద్యులతో ఆపరేషన్ చేయించి ప్రాణాలను కూడా కాపాడారు. ప్లాస్టిక్ వినియోగంతో మానవులకే కాకుండా జంతువులకు, పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతున్నందున ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించాలని పర్యావరణ వేత్తలు, మేధావులు కోరుతున్నారు. నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలను అరికట్టకుండా దానిని ఓ ఆదాయవనరుగా మున్సిపల్ అధికారులు వినియోగించుకోకుండా ఇకనైనా అమ్మకాలు, వినియోగంపై కఠినంగా చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన అవసరం ఉంది.

**కమీషనర్ వివరణః** ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగంపై మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డిని వివరణ కోరగా దాడులు నిర్వహిస్తూ జరిమానాలను కూడా విధిస్తున్నామని తెలిపారు. రిటైలర్లతో పాటు హోల్‌సేల్ వ్యాపారులపై కూడా దాడులను నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

## నంద్యాల జిల్లా ర్యాపిడ్, బ్లిట్జ్ చదరంగం జట్టు ఎంపిక పోటీలు ప్రారంభం



పోటీలు ప్రారంభిస్తున్న జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం క్రాంతి నగర్‌లో ఉన్న శ్రీశాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నంద్యాల జిల్లా రాపిడ్ మరియు బ్లిట్జ్ విభాగాలలో చదరంగంజట్లఎంపిక పోటీలు ప్రారంభం అయ్యాయి. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ మేథో క్రీడ అన్నారు.ఈ క్రీడ విద్యార్థులలో ఏకాగ్రత పెంచుతుందని,మెదడును పదను పెడుతుందని,సమయ స్ఫూర్తి , విజయ కాంక్ష ఇనుమడింప చేస్తుందని అన్నారు. డిసెంబర్ రెండవ వారంలో నంద్యాలలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు నిర్వహిస్తున్నామని ప్రకటించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ మాట్లాడుతూ నిరంతర సాధన ద్వారా క్రీడలలో విజయాలు సాధించవచ్చన్నారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవడి విద్యార్థులు చదువులో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు.జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎంపికైన జట్లు పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం నందు జరగబోవు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో 150 మంది క్రీడాకారులు, కోచ్ లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరులను దర్శించుకున్న ఎపీ ఈ.ఆర్.సి ఛైర్ పర్సన్


యాగంటి ఆలయంలో సి.వి నాగార్జున రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఎపీ ఈ.ఆర్.సి ఛైర్ పర్సన్ సి.వి నాగార్జున రెడ్డి దంపతులు ఆదివా రంనాడు యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకో గానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఉమామహేశ్వరు లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వారిని అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధృవపత్రాల పరిశీలన

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె మండలంలోని కస్తూరిబా పాఠశాల నందు ఖాళీగా ఉన్న వంట మనిషి మరియు డే వాచ్ ఉమెన్, నైట్ వాచ్ ఉమెన్ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న వారు నేడు నంద్యాలలోని సైంట్ జోసఫ్ ఉన్నత పాఠశాల, డేనియాల్‌పురం నందు ఉదయం 9గంటలకు వారి యొక్క వొరిజినల్ ఆధార్ కార్డు, రెసిడెన్సియల్ సర్టిఫికేట్, ధృవీకరణ పత్రం మరియు అర్హతకు సంబంధించిన వొరిజినల్ ధృవపత్రాలతో హాజరు కావాలని హాజరు కాని అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లు ఎం.ఈ.ఒ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ముత్యాలపాడులో గురువులతో పూర్వ విద్యార్థులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలం లోని ముత్యాలపాడు ఎస్‌పీజీ ఉన్నత పాఠశాలలో చదివిన 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులఆత్మీయసమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు,కడప, అనంతపురం, హైదరాబాదు,చెన్నై,బెంగళూరు తదితర ప్రాంతాల్లో స్థిర పడిన 40 మంది పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. 26 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వపుఉపాధ్యాయులు హెచ్ఎం నళినీ,భరత్ భూషణ్, సంగీతారాణి,శాంతకుమారి, డేవిడ్,దివాకర్,జ్ఞానమణి, లారెన్స్, చంద్రకళ,మహానందప్పలను శాలువ, మెమెంటోలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు..అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులు పెద్దయ్య,శిలాస్,సుందరరావువాహాబ్ లకు ఘనంగా నివాళులు అర్పించారు. పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీల అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేయాలి


మాట్లాడుతున్న రంగప్ప

**కర్నూలుస్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలో యూనివర్సిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రణాళిక సిద్ధం చేసి అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప, యూనివర్సిటీ కన్వీనర్ రామక్రిష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం రాయలసీమ యూనివర్సిటీలో యూనివర్సిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నత విద్యా వ్యవస్థ కుంటుపడిందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. జిల్లాలోని యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అమర్, రాజు, మౌలాలి, భరత్, జోష్, శ్రీను, భాస్కర్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ


సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేసిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నాను అని ఆదుకోవడం సీఎం చంద్రబాబునాయుడు మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో రూ. 7లక్షల 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎన్ఎండి ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ప్రమాదాలు, అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా లేదా ఆరోగ్యపరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావాల్సిన డబ్బులు లేకపోవడం వారి స్తోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్‌కు విన్నవించుకున్న వారి ఆవేదన విని సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేయించారన్నారు. సీఎం సహాయ నిధి నుంచి 11మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన రూ. 7లక్షల 60వేలు చెక్కుల రూపంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందజేశారు. ఈకార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి, తిమ్మయ్య, పోలూరు జోజిరెడ్డి, జయచంద్రారెడ్డి, మాబాషా, అయ్యలూరు మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వరరెడ్డి 7,8 వార్డుల ఇన్‌చార్జిలు స్కలాబ్, ఉప్పరి సురేష్‌కుమార్,మంజుల సుబ్బరాయుడు, నాగరాజు, రామకృష్ణ, గంగుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి


పోస్టుకార్డులతో మహిళలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పరిగెల మురళీక్రిష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలులో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. కొత్తబస్టాండు నుంచి కార్యకర్తలతో కలిసి బస్సులో ప్రయాణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా ఉచిత బస్సు ప్రయాణంపై ఇంతవరకు నిర్ణయం తీసుకో లేదన్నారు. పక్కన రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్ పార్టీ హామీని నిలబెట్టుకుందన్నా రు. ఈ రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నా రు. సూపర్‌సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. పోస్టుకార్డు ద్వారా ఉద్యమం చేపట్టి సీఎంకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్‌ఖాజాహుసేన్, జిలానీ బాష, ప్రమీల, అబ్దుల్‌హై, సాయిక్రిష్ణ, ప్రతాప్‌రెడ్డి,రమేష్, మధు, సుంకన్న,గోవిందు, చక్రి, కరుణమ్మ, అయ్యమ్మ, సావిత్రి, రాములమ్మ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగా పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలి


క్రీడాకారులకు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

**కర్నూలుస్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి యోగా పోటీల్లో కర్నూలు జిల్లా క్రీడాకారులు రాణించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా యోగా సంఘం చైర్మన్ లక్ష్మికాంతరెడ్డి అన్నారు. ఈ నెల 24వతేదీ నుంచి 27వతేదీ వరకు హిమచల్‌ప్రదేశ్‌లో జరుగబోయే 49వ జాతీయ స్థాయి సబ్, జూనియర్ బాలబాలికల విభాగంలో పాల్గొనబోయే క్రీడాకారులకు ఆదివారం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు కర్నూలు జిల్లా నుంచి 110మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి పాల్గొనడం గర్వకారణమన్నారు. జాతీయ స్థాయిలో సత్తా చాటి పతకాలు సాధిస్తే నజరానా అందిస్తారనానరు. బాలుర, బాలికల విభాగంలో మనశ్రీ, క్రిష్ణప్రియ, లిఖిత్, సాకేత్, సాత్విక్, రూపమోహన్ నాయుడు, మహమ్మద్‌ఆశాజ్‌లు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్‌శెట్టి, హ్యాండ్ బాల్ సంఘం జిల్లా కార్యదర్శి రుద్రారెడ్డి, జిల్లా యోగా సంఘం సభ్యులు బ్రహ్మానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, అశోక్‌రెడ్డి, విజయకుమార్, శ్రీనివాసులు, మునిస్వామి, శశిధర్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కల్లూరు మండల పరిధిలోని పర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజనిర్వహించారు. గ్రామ సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. గ్రామాలను అభివృద్ధే లక్ష్యంగా ఒక ప్రణాళిక రూపొందించి అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, తహసీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీవో శేషాచలరెడ్డి, టీడీపీ కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు,నాయకులు మేకల శేషన్న, శేఖర్, మహానంది, రామగిడ్డయ్య, రవి, మాదేష్, ఉలిందకొండ ఇవి.రమణ, సల్కాపురం దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## నూతన కాలనీలు, గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:**

నూతన కాలనీలు, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తాండ్రపాడు సర్పంచ్ జయన్న అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బి.తాండ్రపాడు గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి కూటమి నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకే పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాంబాబు, టీడీపీ నాయకులు యేసు, రామక్రిష్ణ, రియాజ్, సాయి అమృత, ఎన్రిచ్ హోమ్స్, స్కంధ శ్రీనిధి కాలనీ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు మద్యం దుకాణాల పై ప్రజలు నిలదీస్తే టీడీపీని అంటగట్టడం ఏంటి..?

- **వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చెయ్యడం మానుకోండి అన్న తమ్ముళ్లు**

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామ ప్రజలు, రైతులు, అందరు కలిసి చిన్న గ్రామానికి రెండు వైన్ షాపులు ఎందుకని వైన్ షాప్ దక్కించుకున్న వైసిపి నాయకులను నిలదీసి నందుకు తెలుగు తమ్ముళ్లను అంటగట్టడం సరికాదని టీడీపీ నాయకులు అంబయ్య, రామాంజనేయులు, కేటీ వెంకటేశ్వర్లు, రామచంద్రలు పేర్కొన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి జిల్లాస్థాయి అధికారుల అండతో దైవందిన్నె గ్రామ ప్రజలను, అలాగే టిడిపి నాయకుల పై తప్పుడు ఫిర్యాదులు ఇస్తున్నారన్నారు. కొంతమంది వైసిపి నాయకులు అందరూ జతకట్టి మాపై లేనిపోని ఆరోపణలు చేస్తూన్నరన్నారు , మా వైన్ షాపును మూసి వేయించే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపించారు. ఇక్కడ టిడిపి కార్యకర్తలు ఎప్పుడు అభివృద్ధిని ఆలోచిస్తూ క్రమశిక్షణతో మెలిగే వారే తప్ప దౌర్జన్యాలు చేసే అలవాటు వున్నవారు ఎవరు లేరన్నారు. గ్రామంలో వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మద్యం దుకాణం దక్కించుకొన్న వెంకటేశ్వర రెడ్డి టీడీపీ నాయకులపై తప్పుడు కేసు పెట్టె ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. గత పాలనలో వారు మద్యం అమ్మకాలు మా బార్ ల సమీపంలో అమ్మకాలు కొనసాగించిన వ్యక్తులు ఎమ్మిగనూరు టీడీపీ నాయకుల పై బురద జల్లే కార్యక్రమం మానుకొంటే మంచిదన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు







